అనధికార చేపల చెరువులను తొలగిస్తాం


ధేనువకొండ రైతులతో మాట్లాడుతున్న నీటిపారుదలశాఖ ఈఈ వెంకటేశ్వర్లు

అద్దంకి, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ జలాశయం పరివాహకంలో సాగు చేసిన అనధికార చేపల చెరువులను తొలగిస్తామని నీటిపారుదలశాఖ ఈఈ ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. అద్దంకి, మద్దిపాడు మండలాల్లోని జలాశయం వెనుక నీరు నిలిచిన ప్రాంతాలను మత్స్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనధికార చేపల చెరువుల తవ్వకం వల్ల పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందంటూ ధేనువకొండ గ్రామానికి చెందిన రైతులు ఈ నెల 13న జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రాలు అందించారు. స్పందించిన అధికారులు బుధవారం సాయంత్రం మద్దిపాడు మండలం గార్లపాడు, అద్దంకి మండలం ధేనువకొండ, మోదేపల్లి రెవెన్యూ పరిధిలో అనధికారికంగా సాగు చేసిన సుమారు 51 ఎకరాలను పరిశీలించారు. కొన్ని చేపల చెరువులకు ఏకంగా విద్యుత్తు స్తంభాలు, తీగలు, నియంత్రికలు ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మండలాల తహసీల్దార్‌లు, నీటిపారుదలశాఖ అధికారులు దీనిపై ఆరా తీశారు. వివరాలు తేల్చిన తరువాత తొలగింపునకు రంగం సిద్ధం చేస్తామని తెలిపారు. ధేనువకొండ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు రామిరెడ్డి ఆదిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పెద్దదోర్నాల: నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజన గూడేల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి డీఎమ్‌హెచ్‌వో, డీఎల్‌టీవో డాక్టర్ రాహుల్ వైద్యసిబ్బందిని హెచ్చరించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం చింతల, కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గిరిజనులు డెంగీ, మలేరియాల బారిన పడకుండా చూడాలన్నారు. క్షయ బాధితులను గుర్తించి వారికి వైద్యం అందించాలన్నారు. అనంతరం డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రజలకు డెంగీ నివారణపై అవగాహన కల్పించారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఒంగోలు గ్రామీణం: జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులకు కనీస వేతన చట్టం కింద రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు ఉప కార్మికశాఖ అధికారి షేక్ గౌస్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. 8 గంటల పని విధానం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతోపాటు, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరారు. వలస కార్మికులకు రక్షణ చట్టం కల్పించడంతోపాటు; రవాణా కార్మిక చట్ట సవరణను ఆపాలని విన్నవించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, నాయకులు జి.శ్రీనివాసులు, సీహెచ్.మజుంధర్, సీహెచ్.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయం ఉందండి.. పంటల బీమా చేయించండి!

❖ రైతులకు కేవీకే శాస్త్రవేత్తల సూచనలు ❖ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే:

ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్‌లో ఇప్పటికే 65 శాతం లోటు వర్షపాతం నెలకొంది. దీంతో పంటల సాగు గణనీయంగా తగ్గింది. ఇప్పటికే వేసిన వారు వాటిని కాపాడుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఆగస్టులో పదునయ్యే వర్షం పడితే తక్కువ ఖర్చు అధిక దిగుబడి ఇచ్చే పంటలను సాగు చేసుకోవడం మేలని కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త జి.ప్రసాద్‌బాబు సూచించారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో ఆయనతో పాటు సస్యరక్షణ శాస్త్రవేత్త వెంకటేష్ పాల్గొని రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని, వర్షాభావంతో పంటలు ఎండిపోతే పరిహారం వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈనాడు మీతోడు

రైతుల ప్రశ్నలకు సమాధానాలిస్తున్న కందుకూరు కేవీకే శాస్త్రవేత్తలు ప్రసాద్‌బాబు, వెంకటేష్

ప్రశ్న: పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కావాలి? **–పి.మురళి, మాచవరం**

శాస్త్రవేత్త: మూడు నెలల కోసారి పాల పుట్టగొడుగుల పెంపకంపై కేవీకేలో మూడు రోజులు పాటు ఉచితంగా శిక్షణ ఇస్తాం. ప్రస్తుతం జరుగుతోంది.

ప్ర: మునగ ఆకు ఎక్కువగా వచ్చే రకాలు ఏంటి? **–శివనారాయణ, కనిగిరి**

శా: పీకేఎం-2, ఓడీసీ-3 రకాల్లో ఆకు బాగా వస్తుంది.

ప్ర: తెల్ల శనగలో మంచి దిగుబడి వచ్చే రకాలు ఏవీ? **–సురేష్, ఒంగోలు**

శా: నంద్యాల శనగ 119, 810 రకాలు మంచి దిగుబడి ఇస్తాయి.

ప్ర: కందిలో నాణ్యమైన రకాలు సూచించండి? **–సుధాకర్, వలేటివారిపాలెం**

శా: డబ్ల్యూఆర్‌జీ 97, టీడీఆర్‌జీ 59, టీఆర్‌జీ 59 రకాలు అధిక దిగుబడినిస్తాయి.

ప్ర: మినుములో అధిక దిగుబడి వచ్చే రకాలు చెప్పండి? **–టి.ఆంజనేయులు, పామూరు**

శా: ఎల్బీజీ 884, 932, 904, టీబీజీ 129 రకాలు.

ప్ర: పొగాకు నారులో వేరుకాయ తెగులు ఎక్కువగా వస్తోంది. నివారణ చర్యలు సూచించండి? **–వెంకటనారాయణ, పొన్నలూరు**

శా: ఎకరంలో 2 లీటర్ల పాసిలోమైసిస్ జీవ శిలీంధ్రాన్ని 100కిలోల పేడ ఎరువు, 100కిలోల వేపపిండి కలిపి 10 రోజులు నీడలో మగ్గపెట్టి ఆఖరి దుక్కులో చల్లుకోవాలి.

ప్ర: పొగాకు నారులో కలుపు నివారణ ఎలా? **–కె.చినబాబు, శ్రీనివాసరెడ్డి, అగ్రహారం, పందలపాడు**

తెగుళ్ల నివారణ చర్యలు

శా: నారు నాటే అయిదు రోజులు ముందు అథారిటి నెక్స్ట్ అనే మందు 20 గ్రాములు, 10 లీటర్ల నీటితో కలిపి అయిదుసార్లు పిచికారీ చేస్తే కలుపు తగ్గుతుంది.

ప్ర: మొక్కజొన్న వేసి 15 రోజులైంది. సస్యరక్షణ చర్యలు సూచించండి? **–ఎన్.రమణయ్య, గుడ్లూరు**

శా: కత్తెర పురుగు సోకే అవకాశం ఉంది. బస్తా యూరియా, అర బస్తా పొటాష్ రెండూ కలిపి మొక్కసుడుల్లో వేయాలి. ఎప్పటికప్పుడు కలుపు లేకుండా చూసుకోవాలి.

ప్ర: వేరుశనగలో వేరుకుళ్లు తెగులు నివారణ చర్యలు సూచించండి? **–కె.కృష్ణారెడ్డి, ఉలవపాడు**

శా: విత్తకముందు కిలో విత్తనాలకు ఎమిడాక్లోప్రిడ్600 ఎఫ్ఎస్ 2ఎంఎల్, నీరు 4 ఎంఎల్, 100 కిలోల పేడ ఎరువు కలిపి చల్లుకుంటే తెగులు సోకదు.

ప్ర: మిరపలో తెగుళ్లు తట్టుకుని మంచి దిగుబడి ఇచ్చే రకాలేంటి? **–డి.కొండలరావు, మహదేవపురం**

శా: గుంటూరు మిరప ఎల్‌సీఏ 643 రకం వైరస్ తెగులు, రసం పీల్చే పురుగును తట్టుకుంటుంది.

ప్ర: మామిడిలో కోత అనంతరం ఏం చేయాలి? **–గంగరాజు, గుడ్లూరు**

శా: జులై, ఆగస్టు నెలల్లో 75 గ్రాముల మామిడి స్పెషల్, 1 షాంపూ, 2 నిమ్మకాయల రసం, 15 లీటర్ల నీళ్లు కలిపి పిచికారీ చేయాలి. కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలి.

ప్ర: మామిడి మొక్కలు చనిపోతున్నాయి. నివారణ చర్యలు సూచించండి? **–జీపీ రావు, కావలి**

శా: టైకోడర్మా, సూడోమోనాస్ జీవశిలీంధ్రాలను లీటరు చొప్పున డ్రిప్‌లో వదిలితే.. మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయి.

ప్ర: ఈ ఏడాది వర్షాలు తక్కువ అంటున్నారు. ఎలాంటి పంటలు వేసుకోవాలి? **–వీరబ్రహ్మేంద్రస్వామి, నరేష్, కొల్లూరి సింగయ్య, లవకుమార్, పి.మాలకొండయ్య, రాళ్లపాడు, టంగుటూరు, అనంతసాగరం, మొగిలిచర్ల, గుడ్లూరు**

శా: ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది కొంచెం ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ప్రస్తుతం పొగాకు పరిస్థితి బాలేదు. ప్రత్యామ్నాయంగా నీటి వసతి ఉంటే మిరప వేసుకోవడం మేలు. వర్షాధారం అయితే కంది, మినుము, ఆముదం, సజ్జ వంటి పంటలను ఆగస్టు లోపు వేసుకోవాలి.

రూ.250 ధర దక్కే వరకు రాజీలేని పోరాటం

ఒంగోలు, టంగుటూరు, న్యూస్‌టుడే: వంద రోజులుగా పొగాకు రైతులు పోరాటం చేస్తున్నా పరిస్థితిలో మార్పులేదని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని త్రోవగుంటలోని ముదిగొండ వంతెన వద్ద 16వ నంబరు జాతీయ రహదారిపై రైతులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. 'పొగాకు ద్వారా ఏటా రూ.88వేల కోట్ల ఆదాయం లభిస్తోంది. ఇందులో కేంద్రానికి రూ.66 వేల కోట్లు, రాష్ట్రానికి రూ.22 వేల కోట్లు దక్కుతాయి. ఇంత ఆదాయం ఉన్నప్పటికీ మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి రూ.వెయ్యి కోట్లు కేటాయించి గిట్టుబాటు ధర కల్పించే ప్రయత్నం చేయటం లేదు. బోనస్ ఇస్తున్నామంటూ బోగస్ మాటలు చెబుతున్నారు. రైతుల తరపున దిల్లీకి వెళ్లిన మంత్రులు, అధికారుల బృందంతో ఏం ఒరిగింది? రూ.250 సరాసరి ధర దక్కే వరకు రైతులు రాజీపడకుండా పోరాటం చేయాలి' అని పిలుపునిచ్చారు. రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి తాలూకా స్టేషన్‌కు తరలించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయంతిబాబు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, రైతు సంఘాల నాయకులు హనుమారెడ్డి, స్వామి, లలితకుమారి పాల్గొన్నారు.

రైతు సంఘం నాయకులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు

జాతీయ రహదారి దిగ్బంధనం పేరిట రైతులు ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. స్వయంగా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు రంగంలోకి దిగి రైతు నేతలతో సంప్రదింపులు జరిపారు. రైతుల కదలికలపై జిల్లా వ్యాప్తంగా సీరియస్‌గా దృష్టి సారించారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. రైతులు ఆందోళనలకు పిలుపునిచ్చిన టంగుటూరు టోల్‌ప్లాజా, త్రోవగుంట ముదిగొండ వాగు బ్రిడ్జి ప్రాంతాల వద్ద పెద్దసంఖ్యలో పోలీసులను మోహరించారు. తీవ్ర రద్దీ ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు.

35 మంది బైండోవర్

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద చేపట్టిన రాస్తారోకోలో 300 మంది రైతులు, రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు. పోలీసులు 150 మంది బందోబస్తు నిర్వహించారు. ఇచ్చిన సమయం మించిపోవడంతో ఆందోళన విరమించాలని పోలీసులు చెప్పే క్రమంలో నిరసన మరింత ఉద్ధృతం చేయడంతో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని టంగుటూరు స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. 35 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు.

ఒంగోలులో వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణాశాఖాధికారులు

నంబర్ ప్లేట్లపై కుల చిహ్నాల తొలగింపు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులో రవాణా శాఖాధికారులు బుధవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు జరిగాయి. నంబర్ ప్లేట్లపై కుల చిహ్నాలు, కుల నినాదాలు ఉన్న వాహనాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. లైట్ మోటార్ వెహికిల్స్‌లో సీటుబెల్టు ధరించకుండా నడపటం, శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలు నడపటం వంటి ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన ఎల్ ఈడీ బల్బులను తొలగించారు. ప్రభుత్వ నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రామచంద్రరావు, ఏఎంవీఐలు జయప్రకాష్, భానుప్రకాష్, జశ్వంత్ పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌లో 47 వాహనాలపై కేసులు నమోదు చేశారు. రూ.65 వేలు అపరాధ రుసుము విధించినట్లు డీటీసీ సుశీల తెలిపారు.

వందశాతం కార్డుదారులకు సరకులు అందించాలి

ఒంగోలు కలెక్టరేట్: ప్రతి నెలా వంద శాతం కార్డుదారులకు సరకులు సరఫరా చేయాలని డీఎస్వో పద్మశ్రీ సూచించారు. ఒంగోలులోని శ్రీనగర్, శ్రీనివాస కాలనీ తదితర ప్రాంతాల్లో 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే సరకులు అందిస్తున్న ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో మొత్తం 1,045 రేషన్ దుకాణాలు ఉండగా; అందులో 65 సంవత్సరాల పైబడిన కార్డుదారుల కుటుంబాలు 77,392 ఉన్నట్లు తెలిపారు. అందులో బుధవారం రాత్రి 8 గంటల సమయానికి 15,067 (19.47 శాతం) కార్డుదారులకు సరకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు నెలాఖరు లోపు వంద శాతం కార్డులకు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు.

శ్రీనగర్‌లో కార్డుదారులకు సరకులు అందజేస్తున్న డీఎస్వో పద్మశ్రీ

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యం

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు గ్రామీణం: బహుజన ఉపాధ్యాయ హక్కుల సాధన, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యంగా బీటీఏ పని చేస్తోందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకటరావు తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో బుధవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉపాధ్యాయులకు, విద్యారంగానికి సేవలు అందించిందన్నారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానం అమలు చేయించడంలో బీటీఏ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. నవంబర్ 14, 15న విజయవాడలో జరిగే రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. సంఘం నాయకులు కె.మోహన్, బత్తుల నాగేంద్ర వదన్, కట్టా రమేష్, షేక్ అబ్దుల్లా, ఏల్చూరి మాధవరావు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయం

మార్కాపురం: పులుల సంరక్షణకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని మార్కాపురం అటవీక్షేత్ర అధికారి ఎస్.పిచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మార్కాపురం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక అటవీశాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ పట్టణంలోని పలు వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడటంతో పెద్ద పులల పాత్ర అత్యంత కీలకమన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వ రంగ సంస్థ) A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759 & 99943 76626

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 21.08.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 21.08.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 20.08.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీతలు/హామీదారులు : 1) M/s లక్ష్మి రబ్బర్ ప్రొడక్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నారు ప్రొప్రయిటర్ : శ్రీ దండే శ్రీనివాసరావు, తండ్రి : డి. యానాదయ్య, C-2, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు రోడ్, ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత). 2) శ్రీ దండే శ్రీనివాసరావు, తండ్రి : డి. యానాదయ్య, డి నెం. 7-15-5/C, అడపా వారి బార్స్, లాయర్‌పేట, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత). 3) శ్రీమతి దండే కవిత, భర్త : డి. శ్రీనివాసరావు, డి నెం.7-15-5/C, అడపా వారి బార్స్, లాయర్‌పేట, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత). 4) శ్రీ దండే శ్రీనివాసరావు, తండ్రి : డి. యానాదయ్య, డి నెం.7-15-5/C, అడపా వారి బార్స్, లాయర్‌పేట, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (హామీదారు). 5) శ్రీమతి దండే కవిత, భర్త : డి. శ్రీనివాసరావు, డి నెం.7-15-5/C, అడపా వారి బార్స్, లాయర్‌పేట, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (హామీదారు). 6) శ్రీ దండే శ్రీహరి, తండ్రి : డి. రంగారావు, డి నెం.2-1-83, గద్దలగుంట, అరిగవారి వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ (హామీదారు).

బకాయి మొత్తం: తేది. 30.06.2026 నాటికి రూ. 7,21,70,126.99/- + తేది. 01.07.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఒంగోలు టౌన్, మహేంద్ర నగర్, వార్డు నెం.5, బ్లాక్ నెం.1, టి ఎస్ నెం.2 నందు విస్తీర్ణం 89.70 చ॥గ॥లులోని (రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.6994/2005 ప్రకారం రెక్టిఫైడ్ చేసిన విస్తీర్ణం) ఇందులో షాప్ నెం.28,29,30 నందు విస్తీర్ణం 828 చ॥అ॥లు దక్షిణం వైపున వరుస రూమ్స్ పడమర నుండి తూర్పు వైపున మొదటి అంతస్తు ఆర్‌సిసి డి నెం.37-1-158 (36 నుండి 40) డాక్యుమెంట్ నెం. 5606/2005 తో కలదు. **హద్దులు : తూర్పు :** మెట్లు దారి, **దక్షిణం :** ఈ ఆస్తి స్వంత గోడకు ఆనుకుని ఉన్న షేక్ ఖాసీమ్ గారి ఆస్తి, **పడమర :** ముక్తినూతలపాడుకు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** 7 అ॥ల వెడల్పు దారి.

ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఒంగోలు టౌన్, మహేంద్ర నగర్, వార్డు నెం.5, బ్లాక్ నెం.1, టి ఎస్ నెం.2 నందు విస్తీర్ణం 195.1 చ॥గ॥లు స్థలం నందు 1730.2 చ॥అ॥లులోని మొదటి అంతస్తు ఆర్‌సిసి డి నెం.37-1-158 (36 నుండి 40) తో కలదు (డాక్యుమెంట్ నెం.6157/2005, తేది.12.09.2005 ప్రకారం ఆస్తి) **హద్దులు : తూర్పు :** ఈ ఆస్తి స్వంత గోడ, **దక్షిణం :** 6 ½ అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర :** మున్సిపల్ బజార్‌కు ఆనుకుని ఉన్న ఈ ఆస్తి సొంత గోడ, **ఉత్తరం :** ఈ ఆస్తి స్వంత గోడ.

ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఒంగోలు టౌన్, మహేంద్ర నగర్, వార్డు నెం.5, బ్లాక్ నెం.1, టి ఎస్ నెం.2 నందు విస్తీర్ణం 74.75 చ॥గ॥లు స్థలం ఇందులో షాప్ నెం.10 మరియు 11 విస్తీర్ణం 485.3 చ॥అ॥లు ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌లోని దక్షిణం వైపు వరుస రూమ్స్ తూర్పు నుండి పడమర (రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.6993/2005 ప్రకారం రెక్టిఫైడ్ చేసిన విస్తీర్ణం) డి నెం. 37-1-158 (36 నుండి 40) తో కలదు (డాక్యుమెంట్ నెం.5607/2005 ప్రకారం ఆస్తి) **హద్దులు : తూర్పు :** షేక్ అబ్దుల్ ఖాదర్ గారి ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ కొంతవరకు, ఈ ఆస్తి మరియు దిల్సాద్ గారి ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ, **దక్షిణం :** ఈ ఆస్తి స్వంత గోడకు ఆనుకొని ఉన్న షేక్ ఖాసీమ్ గారి ఆస్తి, **పడమర :** గ్రౌండ్ ఫ్లోర్‌లోని షేక్ అబ్దుల్ ఖాదర్ గారి ఆస్తి కొంతవరకు మరియు మొదటి అంతస్తులోని మెట్లు కొంతవరకు, **ఉత్తరం :** 7 అ॥ల వెడల్పు దారి.

ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఒంగోలు టౌన్, మహేంద్ర నగర్, వార్డు నెం.5, బ్లాక్ నెం.1, టి ఎస్ నెం.2 నందు విస్తీర్ణం 44.85 చ॥గ॥లు స్థలం (రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.6993/2005 ప్రకారం రెక్టిఫైడ్ చేసిన విస్తీర్ణం) ఇందులో నిర్మించబడిన ఆర్‌సిసి రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తు ఎసిసి నిర్మాణం డి నెం. 37-1-158 (36 నుండి 40) తో కలదు. (డాక్యుమెంట్ నెం.5607/2005 ప్రకారం ఆస్తి) **హద్దులు : తూర్పు :** షేక్ అబ్దుల్ ఖాదర్ గారి మిగిలిన ఆస్తి, **దక్షిణం :** ఈ ఆస్తికి ఆనుకుని ఉన్న షేక్ ఖాసీమ్ గారి ఆస్తి, **పడమర :** ముక్తినూతలపాడుకు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** పల్లపాటి సామ్యూల్ మరియు ఇతరులు యొక్క ఆస్తి.

పైన ఐటమ్ 1 & 2 మొత్తం విస్తీర్ణం 119.60 చ॥గ॥లు స్థలం మరియు అందులో నిర్మించిన రెండవ అంతస్తు ఆర్‌సిసి 4465 చ॥అ॥లు, మూడవ అంతస్తు ఎసిసి 4465 చ॥అ॥లు నిర్మాణం (డాక్యుమెంట్ నెం.5607/2005, తేది.17.08.2005).

రిజర్వు ధర: రూ.1,73,87,000/- ధరావత్తు సొమ్ము: రూ.17,38,700/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9994376626.
* బిడ్డర్లు తమ ఆఫర్‌లను ఆస్తి రిజర్వు ధర ఉన్నవాటికి రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 29.07.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**పంజాబ్ నేషనల్ బ్యా